# <u>చదువంటే ఆలోచన సోదరా!</u>

పల్లవి : చదువంటే ఆలోచన సోదరా
చదువుతుంటే ఆనందం తెలుసుకోరా సోదరా ..చదువంటే..

చరణం: పోటీ ప్రపంచంలో - ముందున్నది ఈ చదువు
ముందున్నది ఈ చదువు
గెలుపు అనే బాటలోన - తొలిమెట్టు ఈ చదువు
తొలి మెట్టు ఈ చదువు

పల్లవి : చదువంటే సంస్కారం సోదరా
చదువుతుంటే సందేశం తెలుసుకోరా సోదరా ..చదువంటే..

చరణం: ప్రజాస్వామ్య జగతిలో - ప్రగతి దారి ఈ చదువు
ప్రగతి దారి ఈ చదువు
అభివృద్ధి భారతంలో - అత్యవసరమీ చదువు
అత్యవసరమీ చదువు

పల్లవి : చదువంటే విజ్ఞానం సోదరా
చదువుతుంటే అనుభవాల సారమేరా సోదరా ..చదువంటే..

చరణం: చదువు లేకపోతే జగతి - ప్రగతి ఆగుతుంది
ప్రగతి ఆగుతుంది
చదువుకుంటే మనమంతా - భవిత బంగరౌతుంది
భవిత బంగరౌతుంది

పల్లవి : చదువంటే గెలుపేరా సోదరా
చదువుతుంటే జయమేరా తెలుసుకోరా సోదరా ..చదువంటే..

రచన
వి.నాగమూర్తి

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com